క్లుప్తంగా

శ్రీకాంతాచారికి ఘన నివాళి



మల్హర్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన కాసోజు శ్రీకాంత చారి వర్ధంతిని మండలంలోని కొయ్యూర్‌లో మండల విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దెంచనాల తిరుపతి, రాంబాబు, చంద్రాచారి, తిరుపతి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాము, మహేష్, రమణచారి, సమ్మయ్య, సమ్మయ్య, రాజమౌళి, ముత్తయ్య, వినయ్‌లు పాల్గొన్నారు.

లైవ్ లెక్చర్‌కు విద్యార్థినుల ఎంపిక

కాటారం: టీ–సాట్ మన టీవి నిపుణలో నిర్వహించే లైవ్ లెక్చర్ కార్యక్రమానికి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారు. మహబూబాబాద్‌లో గురుకుల ఆర్‌సీఓ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం సూపర్ స్టూడెంట్స్ లెక్చర్ ప్రోగ్రాం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ లలితాదేవి తెలిపారు. మహబూబాబాద్ రీజియన్ పరిధిలోని 11 విద్యాసంస్థల విద్యార్థులు ఈ ప్రోగ్రాంలో పాల్గొనగా స్థానిక గిరిజన బాలికల కళాశాలకు చెందిన హరిప్రియ, ప్రజ్ఞ ప్రతిభ కనబర్చారు. సీనియర్స్ విభాగంలో ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న హరిప్రియ ఎలక్ట్రో మ్యాగ్నటిక్ ఇండకర్టర్ అంశంపై, జూనియర్ విభాగంలో పదవ తరగతి చదువుతున్న ప్రజ్ఞ హిందీ అంశంలో బరసేతే బాదల్ అనే అంశంపై లెక్చర్ ఇచ్చారు. దీంతో విద్యార్థినులు మొదటి బహుమతిగా రూ.1500 నగదు గెలుచుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను టీ–సాట్ మనటివి కార్యక్రమానికి ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థినులు ఎంపికవడంపై ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు



కాటారం: కార్తీకమాసాన్ని పురస్కరించుకొని మండల కిరాణ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని మేడిపల్లి అటవీ ప్రాంతంలో గల ఉసరి వనంలో కిరాణ వ్యాపారుల కుటుంబాలు సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. పురోహితులు మాడుగుల నాగరాజుశర్మ వేదమంత్రోచ్ఛరణల మధ్య సత్యనారాయణవ్రతం చేపట్టారు. అనంతరం అన్నదానం చేశారు. ప్రతి ఏడాది కార్తీకమాసంలో కిరాణవర్తక సంఘం ఆధ్వర్యంలో కిరాణ వ్యాపారులు సామూహిక సత్యనారాయణవ్రతాలు, అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు కలికోట శ్రీనివాస్ తెలిపారు. సామూహిక సత్యనారాయణవ్రతం సందర్భంగా పెద్దలు, చిన్నారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు అటవీప్రాంతంలో ఆహ్లాదంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కిరాణ వర్తక సంఘం సభ్యులు గంగిరెడ్డి లచ్చిరెడ్డి, చిట్టూరి రవీందర్, మల్లారెడ్డి, బొమ్మ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: బాణసంచా కాలుస్తున్న కాంగ్రెస్ నాయకులు



భూపాలపల్లి రూరల్: విక్టరీ చూయిస్తున్న కర్ణాటక ఎమ్మెల్యే నాంగే గౌడ



ఎస్ఎస్ తాడ్వాయిలో సంబురాలు చేసుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు



కాంగ్రెస్ నాయకుల సంబురాలు

ఏటూరునాగారం: ఎమ్మెల్యేగా సీతక్క అధిక మెజార్టీతో గెలవడంతో ఏటూరునాగారంలో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు మిన్నంటాయి. మండల కేంద్రంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు టపాసులు పేల్చి, రంగులు చల్లుకొని సంబరాలు నిర్వహించుకున్నారు.

ఎస్ఎస్ తాడ్వాయి: ఎమ్మెల్యేగా సీతక్క విజయం సాధించడంతో మండలంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సంబురాలు చేసుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగజ్యోతి పై సీతక్క 30 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించడంతో కాంగ్రెస్ నాయకులు సంబరాల్లో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియక్ నాయకులు ఆరెం లచ్చుపటేల్, సర్పంచ్ ఇర్ప సునిల్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పాక సాంబయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు రవికుమార్, నాయకులు పాక రాజేందర్, చక్రపాణి, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంగపేట: ఎమ్మెల్యే సీతక్క భారీ మెజార్టీతో గెలుపొందడంతో మండలంలోని ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ శ్రేణులతోపాటు అభిమానులు, కార్యకర్తలు బాణాసంచాలు కాల్చి సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఒకరిపై ఒకరు రంగుల చల్లుకొని జై కాంగ్రెస్ జై సీతక్క అంటు నినాదాలు చేశారు.

గోవిందరావుపేట: సీతక్క గెలువడంతో మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు చేసుకున్నారు. గోవిందరావుపేట మండలంలోని చల్వాయి, గోవిందరావుపేట, పస్రా, దుంపెల్లిగూడెం, బుస్సాపూర్, మచ్చాపూర్, రాంనగర్, లక్ష్మీపురం, పాపయ్యపల్లి, బాలాజీ నగర్ గ్రామాలలోని సెంటర్ల వద్ద బాణా సాంచా పేల్చి కాంగ్రెస్ కార్యకర్తలు సంబురాలు నిర్వహించుకున్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఇంటి వద్ద కుడా స్వీట్లు పంచుకొని సంబురాల్లో మునిగి తేలారు.

మొగుళ్లపల్లి: ఎమ్మెల్యేగా గండ్ర సత్యనారాయణరావు గెలుపొందడంతో మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం బణసంచా కాల్చి పెద్ద ఎత్తున సంబురాలు చేసుకున్నారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. నాయకులు ఎర్రబెల్లి పున్నంచందర్‌రావు, ఎలేటి సదాశివరెడ్డి, మోరె జయపాల్‌రెడ్డి, ఎలేటి నర్సింహారెడ్డి, గుండారపు తిరుపతి, కిషన్‌రావు, యవకులు పాల్గొన్నారు.

చిట్యాల: ఎమ్మెల్యేగా గండ్ర సత్యనారాయణరావు విజయం సాధించడంతో మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు చిలుకల రాయకోంరు, గంగాధారి రవీందర్, నాసర్, శ్రీధర్, బుర్ర మల్లేష్, గుర్రం అశోక్, మైదం రాజ్‌కుమార్, ఆల్లం రాజు, చిలుముల రాజమౌళి, బుర్ర శ్రీనివాస్, బుర్ర లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎస్ తాడ్వాయి: సంబురాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, మహిళలు

మహాముత్తారం: మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భారీ మెజార్టీతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో ఆదివారం మహాముత్తారం మండలంలోని రేగులగూడెం, మహాముత్తారం, కోనంపేట, తదితర గ్రామాల్లో బైక్‌ర్యాలీలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు.

ఎన్ఆర్ఐల సంబరాలు

మహాముత్తారం: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో పాటు మంథని నియోజకవర్గంలో దుద్దిళ్లశ్రీధర్‌బాబు భారీ మెజార్టీతో గెలుపొందడంతో తెలంగాణ ప్రాంతానికి చెందిన గంగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, బండం ముఖేష్‌రెడ్డి, బెల్లంకొండ రాజు, ఓడేటి అఖిల్, జామనగుంట కిరణ్, కుంబం నాగరాజు అనే ఎన్ఆర్ఐలు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న ప్రాంతంలో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు.

కాటారం: మంథని ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విజయం సాధించడంపై మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబురాలు మిన్నంటాయి. బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, నాయకులు చీమల వెంకటస్వామి, గద్దె సమ్మిరెడ్డి, ఆంగోతు సుగుణ, కొట్టె ప్రభాకర్, కుంభం స్వప్న, రూపేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్: శ్రీధర్ బాబు గెలుపోందడంతో మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి టాపాసులు పేల్చి సంబురాలు చేసుకున్నారు. జెడ్పీటీసీ అరుణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్‌ఖాన్, ఎంపీటీసీ సుధాకర్, యుత్ నాయకుడు దాబడె బాలజీరావు, కుంభం పద్మ, ప్రణయ్, వెంకటరమణ పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: ఎమ్మెల్యేగా గండ్ర సత్యనారాయణరావు విజయం సాధించడంతో కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. సత్యనారాయణరావుకు ఓట్ల లెక్కింపులో రౌండ్ రౌండ్‌కు ఆధిక్యత వస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు రెట్టింపు ఉత్సాహంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు టపాసులు కాల్చుతూ..రంగులు చల్లుకుంటూ హర్షం వ్యక్తం చేశారు.

రేగొండ: కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు 52వేల మెజార్టీతో గెలుపొందారు. దీంతో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాలలోని అన్ని గ్రామాల ప్రజలు సంబరాలు చేసుకున్నారు. పార్టీ నాయకులు బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.

కాళేశ్వరంలో..

కాళేశ్వరం: దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు 30,475 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో సాయంత్రం మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు బాణాసాంచా కాల్చి, గ్రామంలో జెండాలతో ర్యాలీ తీశారు. నినాదాలు చేస్తు ర్యాలీగా గ్రామంలో తిరిగారు. నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

మల్హర్: శ్రీధర్‌బాబు గెలుపొందడంతో మల్హర్ మండలం కొయ్యూర్‌లో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంబురాలు చేసుకున్నారు. బాణాసాంచా కాల్చి, గ్రామంలో జెండాలతో ర్యాలీ తీశారు.



గోవిందరావుపేట: కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అశోక్‌ని ఎత్తుకున్న కార్యకర్తలు



చల్వాయిలో..



ఏటూరునాగారంలో..

టేకుమట్ల: అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో గండ్ర సత్యనారాయణరావు విజయం సాధించడంతో మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు బోండ్ల మహేష్, నాంపెల్లి వీరేశం, చిరంజీవి, దాసరి సంపత్, కుమార్, ఆడెపు సంపత్, భూపెల్లి రవిందర్, క్రాంతి, వైనాల రవిందర్ పాల్గొన్నారు.



ములుగు మండలం అన్నంపల్లిలో..



మహాముత్తారం: యామన్‌పల్లిలో..



టేకుమట్ల: వెంకట్రావుపల్లిలో..



మహాముత్తారం: కేక్ కట్ చేస్తున్న ఎన్ఆర్ఐలు



టేకుమట్ల: విజయోత్సవ ర్యాలీలో నాయకులు



రేగొండలో..



కాటారంలో..



మల్హర్‌లో..



భూపాలపల్లి రూరల్: అంబేడ్కర్ సెంటర్‌లో..



భూపాలపల్లి రూరల్: బాణసంచా కాలుస్తున్న ఎన్‌టీయూసీ నాయకులు



మహాముత్తారంలో స్వీట్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



చిట్యాలలో కాంగ్రెస్ నాయకుల సంబురాలు



భూపాలపల్లి రూరల్: సీపీఐ కార్యాలయంలో..

భూపాలపల్లిలో అభ్యర్థులకు పోలైన ఓట్లు

అభ్యర్థి	పార్టీ పేరు	పోలైన ఓట్లు
చందుపట్ల కీర్తిరెడ్డి	బీజేపీ	14,731
గజ్జి జితేందర్	బీఎస్పీ	2,010
గండ్ర వెంకటరమణారెడ్డి	బీఆర్ఎస్	70,417
గండ్ర సత్యనారాయణరావు	కాంగ్రెస్	1,23,116
అడ్లకొండ స్రవంతి	ఆబాద్	1,130
అష్రిఫ్ మహ్మద్	ఎంసీపీఐ(యూ)	916
కొత్తూరి రవీందర్	డీఎస్పీ	661
చేపూరి ఓదెలు	బీఎస్‌డీపీ	179
పెండెల దేవరాజు	ఆర్‌పీసీఎస్	157
మారెపెల్లి మల్లయ్య	సీపీఐ(ఎంఎల్)	145
రత్నం పోషమ్మ	సోషల్ జస్టిస్ పార్టీ	389
ఎస్ రమేష్‌గుప్తా	భారత్ స్వదేశీ కాంగ్రెస్	240
తాళ్లపెల్లి రమేష్‌గౌడ్	ఆదార్	3,464
వంగర సాంబయ్య	తెలంగాణ కమ్యూనిష్టు పార్టీ ఆఫ్ ఇండియా	1,012
సదా అఖిల్‌రెడ్డి	జన శంఖారావం పార్టీ	314
అల్లం మహేష్	స్వతంత్ర	833
కొటం రవీందర్	స్వతంత్ర	328
పొన్నం బుచ్చయ్య	స్వతంత్ర	275
జి రజిని	స్వతంత్ర	491
వావిలాల లక్ష్మణ్	స్వతంత్ర	463
మంథెన సంపత్	స్వతంత్ర	2,901
గొడుగు సాహిత్	స్వతంత్ర	280
సిరిపెల్లి రాజయ్య	స్వతంత్ర	406
నోటా		830
టెండర్ ఓటు		01

భూపాలపల్లిలో రౌండ్ల వారీగా ఫలితాలు..

భూపాలపల్లి/భూపాలపల్లి అర్బన్:

రౌండ్	బీఆర్ఎస్	కాంగ్రెస్
01	2970	4985
02	2816	5098
03	2774	4988
04	3158	5932
05	3166	4853
06	3598	6292
07	3129	4575
08	2868	5273
09	3560	5814
10	2863	6443
11	3095	6438
12	3516	5194
13	2992	4974
14	3097	5130
15	3476	5566
16	3243	6399
17	3143	4683
18	3599	5102
19	2891	5553
20	2613	5183
21	2717	4652
22	2921	5524
23	1971	3615

ములుగు నియోజకవర్గంలో అభ్యర్థులకు పోలైన ఓట్లు

అభ్యర్థి	పార్టీ	పోలైన ఓట్లు
అజ్మీరా ప్రహ్లాద్	బీజేపీ	5,388
ధనసరి సీతక్క	కాంగ్రెస్	1,02,267
బడే నాగజ్యోతి	బీఆర్ఎస్	68,567
భూక్య జంపన్న	బీఎస్పీ	1,347
చంద్రునాయక్	స్వతంత్ర	1,504
మల్యాల మనోహర్	స్వతంత్ర	353
వజ్జ జ్యోతిబసు	స్వతంత్ర	190
కాపుల సమ్మయ్య	స్వతంత్ర	300
బంగారి నరేష్	స్వతంత్ర	483
మద్దిల్ల వెంకటేశ్వర్లు	స్వతంత్ర	3,709
వజ్జ సమ్మక్క	స్వతంత్ర	1,538
నోటా		1,937

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



గణపురం: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మైలారం గ్రామంలోని పెట్రోల్ బంక్ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసలు తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సాయికిరణ్(22), పవన్‌కల్యాణ్ గణపురం మండలంలోని బుద్దారం గ్రామానికి ఆదివారం వారి బంధువుల గృహప్రవేశానికి వచ్చి తిరిగి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. ఈ క్రమంలో మైలారం వద్ద లారీ ఢీ కొట్టడంతో సాయికిరణ్ అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో పవన్‌కల్యాణ్‌కు తీవ్ర గాయాలు కాగా అతనిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

ములుగు గడ్డపై కాంగ్రెస్ జెండా..

ములుగు రూరల్: శాసన సభ ఎన్నికల్లో ములుగు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరింది. బీఆర్ఎస్ తరుపున సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ పోచంపల్లి ప్రచారానికి వచ్చిన ప్రజలను ఆకర్షించలేకపోయారని సీతక్క గెలుపుతో కనిపించింది. గెలుపు ఖాయమయినప్పటి నుంచి కార్యకర్తలు నూతన జోష్‌తో తేలియాడారు.

సీతక్క నేపథ్యం

ములుగు మండలం జగ్గన్నపేట గ్రామానికి చెందిన ధనసరి సమ్మక్క–సారయ్యలకు 1971లో జన్మించింది. 10వ తరగతి అనంతరం నక్సలైట్ ఉద్యమంలోకి వెళ్లింది. 2002లో జనజీవన స్రవంతిలో కలిసింది. 2004లో టీడీపీ తరుపున ములుగు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలయింది. 2009లో పోదెం వీరయ్యపై గెలుపొందింది. 2014లో టీఆర్ఎస్ అభ్యర్థి అజ్మీర చందూలాల్‌పై ఓడిపోయింది. 2018లో టీఆర్ఎస్ అభ్యర్థి అజ్మీర చందూలాల్‌పై గెలపొందింది. ప్రస్తుతం బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిపై మూడవ సారి గెలుపొందింది. సీతక్కకు కుమారుడు సూర్య ఉన్నారు.

కలిసివచ్చిన అంశాలు

సీతక్క నిత్యం ప్రజల మధ్య ఉండే నాయకురాలిగా గుర్తింపు పొందింది. ముఖ్యంగా కరోనా సమయంలో ఇంటింటికీ వెళ్లి నిత్యావసర సరుకులను పంచుతూ అండగా నిలబడింది. దీనికి తోడు వర్షాల కాలంలో వచ్చిన వరదలతో ప్రాణపాయ స్థితిలో ఉన్న ప్రజలను రక్షించడంలో ప్రభుత్వంతో మాట్లాడి హెలికాప్టర్ సహాయంతో ప్రజలను కాపాడి సురక్షింత ప్రాంతాలకు తరలించడంలో ప్రముఖ పాత్ర పోషించింది. ఇదిలా ఉండగా ఆయా స్వచ్ఛంద సంస్థలు, ఎన్ఆర్ఐల సాయం కోరి ప్రజలకు అవసరమైన సరుకులను పంపిణీ చేసింది. పోడు భూముల విషయంలో అటవీ శాఖ అధికారులు మహిళలను లెక్కచేయకుండా చెట్టుకు కట్టేసీ కొట్టిన విషయంలో అండగా నిలిచి ఇంటి ఆడబిడ్డల ఆదుకుంది. దీంతో మల్లంపల్లి మండల ఏర్పాటు, ఏటూరునాగారం సబ్ డివిజన్, వరదలకు ధ్వసమైన రోడ్లను మరమ్మతు చేయడం వంటి విషయాలలో ముందుండి పోరాడింది.

జిల్లాకేంద్రంలో భారీ ర్యాలీ

12వ రౌండ్ చేరుకునే సరికి సీతక్క మెజార్టీ వైపు ఏకపక్షంగా అడుగులు వేయడంతో కార్యకర్తలు, మద్దతుదారులు బాణసంచా కాల్చడం మొదలు పెట్టారు. గెలిచిన తరువాత బయటకు వచ్చిన సీతక్కకు పోలీసులు రోప్ పార్టీద్వారా కలెక్టరేట్ ఆవరణ దాటించారు. అప్పటికే పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా చేరుకున్నారు. ప్రత్యేక వాహనంలో సీతక్క ప్రజలకు అభివాదం చేస్తూ సీతక్క జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ ప్రజలను పలుకరిస్తూ ముందుకు సాగింది. కాబోయే మంత్రి, సీఎం సీతక్క అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలు హోరెత్తించాయి. గెలుపొందిన అనంతరం మేడారం చేరుకొని సమ్మక్క–సారలమ్మ తల్లులను దర్శించుకున్నారు. అక్కడ నుంచి రామప్ప రామలింగేశ్వర స్వామి, ములుగు మండలంలోని గట్టమ్మ తల్లిని దర్శించుకొని హైదరాబాద్‌కు బయలుదేరారు.